Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

RIGHT TO INFORMATION

అంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 7] AMARAVATI, THURSDAY, 20th MAY 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th May, 2021.

### L. A. BILL No. 7 of 2021.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965 AND THE MUNICIPAL CORPORATIONS ACT, 1955.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Act, 2021. *Short title and Commencement.*

(2) (i) the first proviso under sub-section (1) in section 2 and the first proviso under sub-section (1) in section 3 shall be deemed to have come into force with effect on and from the 13th May, 2021.

(ii) the remaining Act shall be deemed to have come into force with effect on and from the 24th March, 2021.

**2.** In the Andhra Pradesh Municipalities Act, 1965,- *Amendment of Act No.6 of 1965.*

(1) for section 23, the following shall be substituted, namely,-

"23. Election of Chairperson and Vice-Chairpersons:-

(1) The elected members referred to in clause (i) as well as ex- officio members referred to in clauses (ii) to (iv-a) of sub-section (2) of section 5 of this Act, shall elect one of its elected Members to be its Chairperson and two(2) of its elected members to be its Vice-Chairpersons at the first meeting of the Council or at any other subsequent meeting to be held within two(2) weeks of the first meeting, after the ordinary elections by show of hands on party basis duly obeying the party whip given by such functionary of the recognized political party, in the manner prescribed. At an election held for that purpose, if Chairperson or Vice-Chairpersons are not elected, fresh election shall be held on the next day. The names of the Chairperson or Vice-Chairpersons so elected, shall be published in the prescribed manner. Any casual vacancy in the said offices shall be filled, in the same manner at a casual election and a person elected as Chairperson or the Vice-Chairperson in any such vacancy shall enter upon office forthwith and hold office only so long as the person in whose place he is elected would have been entitled to hold office, if the vacancy had not occurred:

Provided that if for any reason, the meeting could not be held for conduct of election to any of the Offices, within two weeks of the first meeting, the matter shall be reported to the State election Commission to fix another date for holding the election.

Provided further that a member voting under this sub-section in disobedience of the party whip shall cease to hold office in the manner prescribed and the vacancy caused by such cessation shall be filled as a casual vacancy.

(2) The Chairperson or Vice-Chairpersons as the case may be, shall be deemed to have assumed office on their being declared as such and shall hold office in accordance with the provisions of this Act and as long as they continue to be elected members, unless they resign or are removed from such office by no- confidence motion or for any other reason in accordance with the provisions of this Act."

(2) In section 50, for sub-sections (1) and (2), the following shall be substituted, namely,-

"(1) The Chairperson may, by an order in writing, delegate any of his functions to one of the Vice-Chairpersons and any of his administrative functions to the Commissioner.

Provided that he shall not delegate any functions which the Council expressly forbids him to delegate.

(2) If the Chairperson has been continuously absent from jurisdiction for more than ten (10) days or incapacitated for more than ten (10) days, his functions shall, during such absence or incapacity, devolve on one of the Vice-Chairpersons as directed by the Government.

Provided that where the absence from jurisdiction of the Chairperson is within the State of Andhra Pradesh, and is on business connected with the municipality, the Chairperson's functions shall not, except to the extent, if any, to which functions have been delegated by him under sub-section (1), devolve on one of the Vice-Chairpersons as directed by the Government."

3. In the Municipal Corporations Act, 1955,- Amendment of Act No.II of 1956.

(1) for section 90, the following shall be substituted, namely,-

"90. Election of the Mayor and Deputy Mayors:-

(1) The elected members referred to in sub-section (1) as well as ex-officio members referred to in sub-section (1-A) of section 5 of this Act, shall elect one of its elected Members to be its Mayor and two(2) of its elected members to be its Deputy Mayors at the first meeting of the Corporation or at any other subsequent meeting to be held within two(2) weeks of the first meeting, after the ordinary elections by show of hands on party basis duly obeying the party whip given by such functionary of the recognized political party, in the manner prescribed. At an election held for that purpose, if Mayor or Deputy Mayors are not elected, fresh election shall be held on the next day. The names of the Mayor and the Deputy Mayors so elected shall be published in the prescribed manner. Any casual vacancy in the said offices shall be filled, in the same manner at a casual election and a person elected as Mayor or the Deputy Mayor in any such vacancy shall enter upon office forthwith and hold office only so long as the person in whose place he is elected would have been entitled to hold office, if the vacancy had not occurred:

Provided that if for any reason, the meeting could not be held for conduct of election to any of the Offices, within two weeks of the first meeting, the matter shall be reported to the State election Commission to fix another date for holding the election.

Provided further that a member voting under this sub-section in disobedience of the party whip shall cease to hold office in the manner prescribed and the vacancy caused by such cessation shall be filled as a casual vacancy.

(2) The Mayor or the Deputy Mayors as the case may be, shall be deemed to have assumed office on their being declared as such and shall hold office in accordance with the provisions of this Act and as long as they continue to be elected members, unless they resign or are removed from such office by no- confidence motion or for any other reason in accordance with the provisions of this Act."

(2) for section 91, the following shall be substituted, namely-

"91. Deputy Mayor when to act as Mayor - (1) When the office of the Mayor is vacant his functions, shall devolve on one of the Deputy Mayors as directed by the Government until a new Mayor is elected.

(2) If the Mayor leaves the City for more than fifteen (15) days or is incapacitated, his functions shall devolve on one of the Deputy Mayors as directed by the Government until the Mayor returns to the City or recovers from his incapacity, as the case may be."

Repeal and savings of Ordinance No. 3 and Ordinance No.6 of 2021.

4. (1) The Andhra Pradesh Municipal Laws (Amendment)Ordinance (Ordinance No.3), 2021 and The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance (Ordinance No. 6), 2021 are hereby repealed.

(2) Notwithstanding such repeals, anything done or any action taken under the said ordinances shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

In line with the 74th Constitutional Amendment Act, 1992 and the 12th Schedule to the Constitution of India, the Urban Local Bodies in the State of Andhra Pradesh have been functioning as vibrant and effective three tier of Local Self Governance.

To further strengthen this Local Self Governance in Urban Areas, the State Government has introduced the Ward Secretariat System through which various welfare programs and services of different Departments are getting converged and delivered to the door step of the Citizens. This reform has, thus, established a system of field functionaries with specific roles and responsibilities for different services and developmental programs including the basic functions of Urban Local Bodies.

In addition to this, the Government in Act No 24 of 2020 (Andhra Pradesh Municipal Laws (Amendment) Act 2020) Dated 8th July 2020, has delegated certain functions to the Mayors/Chairpersons of the Municipal Corporations and Municipalities/Nagarpanchayats like maintaining proper sanitation, water supply, street lighting and scientific process & disposal of solid and liquid wastes and to ensure that 100% Households and commercial establishments segregate the waste and handover to person/agency authorised by the Corporation/Municipality and to ensure 100% removal of encroachments on Government/Municipal lands and to ensure no unauthorized constructions, etc.,

This has bestowed considerable responsibility on the office of the Mayors/ Chairpersons. It has also provided a setting where the Elected Bodies can now function in a more transparent, accountable and efficient manner by fully utilizing these Systems and arrangements. The Municipal Acts also provide powers to the Mayors and Chairpersons where some of their powers/functions can be delegated to the Deputy Mayors and Vice Chairpersons for better distribution of work and responsibilities in the light of ever expanding scope of activities in the Urban Sector.

Municipalities are now taking over additional burden of work due to diseases like Corona, unknown maladies like the one which occurred in Eluru, increasing Air pollution, increased water pollution of rivers as being frequently cautioned by the National Green Tribunal, increasing migration into Urban Areas due to mechanization of Agriculture and allied Occupations, increased corporatization of various activities etc. As step towards this end, Government launched preparatory action to the Clean Andhra Pradesh (CLAP) Program amongst other programs like providing Urban Housing in Eco Friendly environs, creating Middle Income Group Layouts with clean surrounding encouraging a work from home concept etc.

In view of the aforementioned reasons there is an increased scope of work which has devolved on the Urban Local Bodies. This increase in workload has necessitated an augmentation in the leadership in the Urban Local Bodies. Hence it is necessary to have two (2) Deputy Mayors in the Municipal Corporations and two(2) Vice-Chairpersons in the Municipalities/Nagarpanchayats to handle the increased workload.

Internationally also in Cities such as New York there are multiple Deputy Mayors, who are specifically responsible for different sectors such as Education, Economic Development, Health etc. In larger Cities such as Washington the Deputy Mayors each oversee one or more critical areas of City Policy. In London the Mayor of London may appoint up to 11 Deputy Mayors as part of the London Mayoral Cabinet. They serve as political advisors with responsibilities and powers corresponding to portfolios delegated by the Mayor.

In the State of Punjab, the Acts provide for Election of Mayor, Senior Deputy Mayor and Deputy Mayors of Corporations.

After bifurcation of the unified State of Andhra Pradesh, the first elections to the Municipal Corporations and Municipalities have concluded and the indirect elections to the posts of the Mayor, Chairperson, Deputy Mayor and Vice Chairperson was scheduled to be held on 18-03-2021. In order to ensure that the Municipal Corporations and the Municipalities are made aware, as on the date of their constitution, of the intention of the Government to provide for one more Deputy Mayor in Municipal Corporations and one more Vice Chairperson in Municipalities, the urgent measure of introducing amendments to the respective enactments was necessitated.

In this context, it was proposed to amend the Municipal Acts to have two Deputy Mayors in case of Municipal Corporations and two Vice Chairpersons in case of Municipalities/ Nagarpanchayats.

Accordingly , Government had decided to amend the Andhra Pradesh Municipalities Act, 1965 and the Municipal Corporations Act, 1955.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, The Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No. 3 of 2021) was promulgated by the Governor on the 23rd March, 2021 and which has been published in Andhra Pradesh Gazette on 24.03.2021.

And further, In pursuance of the Ordinance No.3 of 2021 Gazette dated 24.03.2021, certain amendments to the Andhra Pradesh Municipalities (Conduct of Election of Chairperson & Vice-Chairperson) Rules, 2005 and Amendments to Andhra Pradesh Municipal Corporations (Conduct of Election of Mayor and Deputy Mayor) Rules, 2005 have to be carried out.

In this connection, as per the Provisions of the Ordinance No.3 of 2021 dated 24.03.2021, "the election of Chairperson, Vice-Chairpersons in Municipalities/Nagarapanchayats and election of Mayor and Deputy Mayors in Municipal Corporations has to be held within two (2) weeks of the first meeting". It is further submitted that the first meetings in all the Municipalities/ Nagarapanchayats & in Municipal Corporations were held on 18.03.2021 and therefore, according to the above amendment the subsequent meetings had to be held on or before 31.03.2021.

Since considerable time is required to draft amendments to the above Rules in consonance with the Ordinance and further these amendments need to get approval from the Government and further at least three clear days'

Notice in advance of the date of the meeting fixed for the election of the Chairperson/ Vice-Chairpersons/Mayor/Deputy Mayors is required to be given to the Members of the Councils, as per the existing rules, the subsequent meetings could not be held within two weeks from 18.03.2021 (date of first meeting) i.e., before 31.03.2021.

In view of the above circumstances, Government have decided to make further amendments to the Andhra Pradesh Municipalities Act, 1965 and the Municipal Corporations Act, 1955.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No. 6 of 2021) was promulgated by the Governor on the 11th May, 2021 and which has been published in Andhra Pradesh Gazette on 13.05.2021.

The Bill seeks to replace the said Ordinances and to give effect to the above decisions.

**B.SATYANARAYANA**

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND**

**URBAN DEVELOPMENT DEPARTMENT**

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**B.SATYANARAYANA**

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND**

**URBAN DEVELOPMENT DEPARTMENT**

**P. BALAKRISHNAMACHARYULU,**

Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, మే నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 7వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 మరియు పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955లను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము, మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) (i) 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఉన్న మొదటి వినాయింపు మరియు 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఉన్న మొదటి వినాయింపు 2021 మే, 13వ తేదీ మరియు అప్పటినుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

(ii) అవశేష చట్టము 2021 మార్చి, 24వ తేదీ మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

1965లోని 6వ చట్టమునకు సవరణ.

2. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లో,-

(1) 23వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"23. ఛైర్‌పర్సన్ మరియు వైస్-ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక:-

(1) ఈ చట్టములోని 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (i)లో పేర్కొనినట్టి ఎన్నికైన సభ్యులు, అదే విధముగా ఖండములు (ii) నుండి (iv-ఎ)లలో పేర్కొనినట్టి పదవి రీత్యా సభ్యులు, విహితపరచబడినట్టి రీతిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందిన అట్టి కార్యనిర్వాహకుడు ఇచ్చిన పార్టీ విప్‌ను విధిగా పాటిస్తూ, పార్టీ ప్రాతిపదికపై చేతులను చూపించడం ద్వారా సాధారణ ఎన్నికల తరువాత కౌన్సిలు మొదటి సమావేశములో లేదా మొదటి సమావేశమునకు రెండు (2) వారములలోగా నిర్వహించబడు ఏదేని ఇతర తదనంతర సమావేశములో దానికి ఎన్నికైన సభ్యుల నుండి ఒకరిని దాని ఛైర్‌పర్సన్‌గాను మరియు మరొక ఇద్దరిని (2) దాని వైస్-ఛైర్‌పర్సన్‌లగానూ ఎన్నుకొనవలెను. దాని నిమిత్తము నిర్వహించిన ఎన్నికలో, ఛైర్‌పర్సన్ లేదా వైస్-ఛైర్‌పర్సన్‌లు ఎన్నిక చేయబడనిచో, ఆ మరుసటి రోజున తాజాగా ఎన్నిక నిర్వహించబడవలెను. ఆ విధముగా ఎన్నిక కాబడిన ఛైర్‌పర్సన్ లేదా వైస్-ఛైర్‌పర్సన్‌ల పేర్లు విహితపరచబడిన రీతిలో ప్రచురించబడవలెను. సదరు పదవులలోని ఏదేని ఆకస్మిక ఖాళీ, ఒక ఆకస్మిక ఎన్నికలో అదే రీతిలో భర్తీ చేయబడవలెను మరియు ఏదేని అట్టి ఖాళీలో ఛైర్‌పర్సన్ లేదా వైస్-ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన వ్యక్తి వెంటనే అట్టి పదవిని చేపట్టవలెను మరియు అతను ఎవరి స్థానములో ఎన్నిక కాబడినాడో అట్టి వ్యక్తి అట్టి ఖాళీ ఏర్పడనియెడల అతను అట్టి పదవిలో ఉండియుండెడి కాలము వరకు పదవిలో ఉండవలెను:

"అయితే, ఏదేని కారణము చేత, ఏవేని పదవులకు ఎన్నిక నిర్వహించుట కొరకు సమావేశము నిర్వహించనిచో, ఎన్నిక నిర్వహించడానికి మరో తేదీని నిర్ణయించడానికి మొదటి సమావేశపు రెండు వారములలోపు ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమీషనుకు నివేదించవలెను."

అయితే ఇంకనూ, పార్టీ విప్‌నకు అవిధేయతగా ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఓటు వేసిన సభ్యుడు, విహితపరచబడిన రీతిలో అతని పదవి నుండి విరమించవలెను మరియు అట్లు విరమించగా ఏర్పడిన ఖాళీ ఒక ఆకస్మిక ఖాళీగా భర్తీ చేయబడవలెను.

(2) ఛైర్‌పర్సన్ లేదా సందర్భాన్నిబట్టి, వైస్-ఛైర్‌పర్సన్లు అట్లు ప్రఖ్యానించబడిన మీదట పదవిని చేపట్టినట్లుగా భావించబడవలెను మరియు ఈ చట్టములోని నిబంధనల ననుసరించి అవిశ్వాస తీర్మానము ద్వారా లేదా ఏదేని ఇతర కారణముచేత అట్టి పదవి నుండి వీరు రాజీనామా చేసిననే తప్ప లేక తొలగించబడిననే తప్ప వారు ఎన్నికైన సభ్యులుగా కొనసాగినంత కాలము ఈ చట్టములోని నిబంధనల ననుసరించి పదవిని కలిగి యుందురు."

(2) 50వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)కు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా:-

"(1) ఛైర్‌పర్సన్, తన కృత్యములలో దేనినైనా వైస్-ఛైర్‌పర్సన్‌లలో ఒకరికి మరియు ఏదేని అతని పరిపాలక కృత్యములను కమీషనరుకు వ్రాతపూర్వక ఉత్తరువు ప్రత్యాయోజనము చేయవచ్చును:

అయితే, అతను అట్లు ప్రత్యాయోజనము చేయుట నుండి కౌన్సిలు అతనిని అభివ్యక్తముగా నిషేధించిన ఏవేని కృత్యములను ప్రత్యాయోజనము చేయరాదు.

(2) ఛైర్‌పర్సన్ పది (10) దినములకు మించి అవిచ్ఛిన్నముగా అధికారపరిధి నుండి హాజరులో లేనియెడల లేదా పది (10) దినములకు పైబడి అశక్తులుగా ఉన్నయెడల, అట్టి గైరుహాజరు లేదా అశక్తులుగా ఉన్న సమయములో తన కృత్యములను ప్రభుత్వము ఆదేశించినట్లుగా వైస్-ఛైర్‌పర్సనులలో ఒకరికి బదలాయించవచ్చును.

అయితే, ఛైర్‌పర్సన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉండి అధికారపరిధి నుండి హాజరులో లేనపుడు, మరియు పురపాలికకు సంబంధించిన కార్యవ్యవహారముపై ఉన్నపుడు, ఛైర్‌పర్సన్ కృత్యములు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అతనిచే ప్రత్యాయోజనము చేయబడిన ఏవేని కృత్యముల మేరకు తప్ప ప్రభుత్వముచే ఆదేశించినట్లుగా వైస్-ఛైర్‌పర్సనులలో ఒకరికి బదలాయించరాదు."

1956లోని IIవ చట్టమునకు సవరణ.

3. పురపాలక కార్పొరేషన్ చట్టము, 1955లో,-

(1) 90వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"90. మేయరు మరియు డిప్యూటీ మేయర్ల ఎన్నిక:-

(1) ఈ చట్టములోని 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనినట్టి ఎన్నికైన సభ్యులు అదే విధముగా ఉప-పరిచ్ఛేదము (1-ఎ)లో పేర్కొనినట్టి పదవి రీత్యా సభ్యులు, విహితపరచబడినట్టి రీతిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందిన అట్టి కార్యనిర్వాహకుడు ఇచ్చిన పార్టీ విప్‌ను విధిగా పాటిస్తూ, పార్టీ ప్రాతిపదికపై చేతులను చూపించడం ద్వారా సాధారణ ఎన్నికల తరువాత కార్పొరేషను మొదటి సమావేశములో లేదా మొదటి సమావేశమునకు రెండు (2) వారములలోగా నిర్వహించబడు ఏదేని ఇతర తదనంతర సమావేశములో దానికి ఎన్నికైన సభ్యుల నుండి ఒకరిని దాని మేయరుగాను మరియు ఎన్నికైన సభ్యులలో నుండి ఇద్దరిని (2) దాని డిప్యూటీ-మేయరులగానూ ఎన్నుకొనవలెను. దాని నిమిత్తము నిర్వహించిన ఎన్నికలో, మేయరు లేదా డిప్యూటీ మేయర్లు ఎన్నిక చేయబడనిచో, ఆ మరుసటి రోజున తాజాగా ఎన్నిక నిర్వహించబడవలెను. ఆ విధముగా ఎన్నిక కాబడిన మేయరు లేదా డిప్యూటీ మేయర్ల పేర్లు విహితపరచబడిన రీతిలో ప్రచురించబడవలెను. సదరు పదవులలోని ఏదేని ఆకస్మిక ఖాళీ, ఒక ఆకస్మిక ఎన్నికలో అదే రీతిలో భర్తీ చేయబడవలెను మరియు ఏదేని అట్టి ఖాళీలో మేయరు లేదా డిప్యూటీ మేయరుగా ఎన్నికైన వ్యక్తి వెంటనే అట్టి పదవిని చేపట్టవలెను మరియు అతను ఎవరి స్థానములో ఎన్నిక కాబడినాడో అట్టి వ్యక్తి అట్టి ఖాళీ ఏర్పడనియెడల అతను అట్టి పదవిలో ఉండియుండెడి కాలము వరకు పదవిలో ఉండవలెను:

"అయితే, ఏదేని కారణము చేత, ఏవేని పదవులకు ఎన్నిక నిర్వహించుట కొరకు సమావేశము నిర్వహించనిచో, ఎన్నిక నిర్వహించడానికి మరో తేదీని నిర్ణయించడానికి మొదటి సమావేశపు రెండు వారములలోపు ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమీషనుకు నివేదించవలెను."

అయితే ఇంకనూ, పార్టీ విప్‌నకు అవిధేయతగా ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఓటు వేసిన సభ్యుడు, విహితపరచబడిన రీతిలో అతని పదవి నుండి విరమించవలెను మరియు అట్లు విరమించగా ఏర్పడిన ఖాళీ ఒక ఆకస్మిక ఖాళీగా భర్తీ చేయబడవలెను.

(2) మేయరు లేక సందర్భాన్ని బట్టి, డిప్యూటీ మేయర్లు, అట్లు ప్రఖ్యానించబడిన మీదట పదవిని చేపట్టినట్లుగా భావించబడవలెను మరియు ఈ చట్టములోని నిబంధనల ననుసరించి అవిశ్వాస తీర్మానము ద్వారా లేదా ఏదేని ఇతర కారణముచేత అట్టి పదవి నుండి వారు రాజీనామా చేసిననే తప్ప లేక తొలగించబడిననే తప్ప వారు ఎన్నికైన సభ్యులుగా కొనసాగినంత కాలము ఈ చట్టములోని నిబంధనల ననుసరించి పదవిని కలిగియుందురు."

(2) 91వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"91. డిప్యూటీ, మేయరుగా వ్యవహరించినపుడు - (1) మేయరు పదవి ఖాళీ అయినపుడు అతని కృత్యములను, క్రొత్త మేయరు ఎన్నిక చేయబడు వరకు ప్రభుత్వముచే నిర్ణయించబడినట్లుగా, డిప్యూటీ మేయర్లలో ఒకరికి బదలాయించవలెను.

(2) మేయరు పదిహేను (15) దినములకు పైబడి నగరము నుండి వెలుపల ఉన్నచో లేదా అశక్తులై ఉన్నచో అతని కృత్యములను మేయరు నగరమునకు తిరిగి వచ్చు వరకు లేదా తన అశక్తత నుండి కోలుకొనువరకు, సందర్భాన్నిబట్టి, ప్రభుత్వము ఆదేశించినట్లుగా డిప్యూటీ మేయర్లలో ఒకరికి బదలాయించవలెను."

2021లోని 3వ అధ్యాదేశము మరియు 6వ అధ్యాదేశము రద్దు మరియు వ్యావృత్తులు.

4. (1) ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) అధ్యాదేశము (3వ అధ్యాదేశము), 2021 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) అధ్యాదేశము (6వ అధ్యాదేశము), 2021 ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

(2) అట్లు రద్దు చేసినప్పటికీ, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేదా ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, ఈ చట్టము క్రింద చేసినట్లు లేదా తీసుకున్నట్లుగానే భావించబడవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

74వ రాజ్యాంగ సవరణ చట్టము, 1992 మరియు భారత రాజ్యాంగములో గల 12వ అనుసూచికి చేయబడిన సవరణల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో, పట్టణ స్థానిక సంస్థల, స్థానిక స్వయం పరిపాలన మూడంచెల విధానములో ప్రతిధ్వనితో సమర్థవంతముగా అమలవుతున్నది.

పట్టణ ప్రాంతములలోని ఈ స్థానిక స్వపరిపాలన మరింత పటిష్టంగా రూపొందేందుకు, వివిధ సంక్షేమ కార్యక్రమములు మరియు వేరువేరు శాఖల సేవలను సమ్మిళితము గావించి పౌరుల గృహముల ముంగిట చేరుకొనేందుకు వీలుగా వార్డు సచివాలయ విధానమును రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ఈ విధానము స్థానిక సంస్థల మౌలిక కృత్యములతోపాటు వివిధ సేవల మరియు అభివృద్ధి కార్యక్రమముల విషయములో నిర్దిష్టమైన క్షేత్రస్థాయి యంత్రాంగము నెలకొల్పుటకు ఇతోధికముగా సహకరిస్తున్నది.

దీనికితోడు, 2020 జూలై 8వ తేదీగల 2020లోని 24వ చట్టం(ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు (సవరణ) చట్టము, 2020) ద్వారా ప్రభుత్వము పురపాలక కార్పొరేషనుల మరియు పురపాలికలు/ నగర పంచాయతీల మేయర్లు/ఛైర్‌పర్సనులకు సక్రమమైన పారిశుధ్య నిర్వహణకు, నీటి సరఫరా, వీధి దీపములు మరియు శాస్త్రీయ ప్రక్రియలు మరియు 100% ఘన, ద్రవ వ్యర్థ పదార్థములను వేరుచేసి తగు రీతిలో పరిష్కరించుటకు మరియు మేరకు కుటుంబాలు మరియు వాణిజ్య సంస్థలు కలిసికట్టుగా శ్రమించి కార్పొరేషన్ మరియు పురపాలికల అధీకృత వ్యక్తులు మరియు ఏజెన్సీలకు అప్పగించడం జరుగుతున్నది, తద్వారా ప్రభుత్వ/పురపాలిక స్థలములలోని అన్యాక్రాంత నిర్మాణాలు తొలగించడానికి 100% మేరకు వీలు కలిగించే వంటి కొన్ని కృత్యములను అప్పగించింది.

ఈ విధానము మేయర్లు/ఛైర్‌పర్సనుల కార్యాలయ పని భారమును మరింత పెంచింది. ఫలితముగా వాటి కర్తవ్య భారము పెరిగింది. అంతేకాక ఎన్నుకొనబడిన సంస్థలు ఎంతో శ్రద్ధతో పారదర్శకముగాను మరియు జవాబుదారీతనముతో వ్యవహరించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతములలో కార్యకలాపాలు హితోధికముగా విస్తరించినందున పనులు మరియు బాధ్యతలను సమర్థవంతముగా నిర్వహింపజేయుటకుగాను మేయర్లు మరియు ఛైర్‌పర్సనులు తమ అధికారములోని కృత్యములను డిప్యూటీ మేయర్లకు మరియు వైస్-ఛైర్‌పర్సనులకు అప్పగించేందుకు పురపాలక శాసనములు వీలు కలిగిస్తున్నాయి.

కరోనావంటి రోగాలు మరియు ఏలూరులో సంభవించిన అంతుచిక్కని వ్యాధి మూలముగా, వాయు కాలుష్యము, నదులలో నీటి కాలుష్యము పెరిగడాన్ని తరచుగా జాతీయ హరిత ట్రిబ్యునల్ హెచ్చరించినది. వ్యవసాయము మరియు దాని అనుబంధ వృత్తుల యాంత్రీకరణ మూలముగా పట్టణ ప్రాంతములకు వలసలు మిక్కిలి అధికమై వివిధ సామూహిక కార్యక్రమాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన కారణంగా పురపాలికలు అదనపు పని భారాన్ని మోస్తున్నాయి. వీటికి పుల్‌స్టాప్ పెట్టడానికి ప్రభుత్వము సన్నాహక చర్యగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ (సిఎల్‌ఎపి) కార్యక్రమమును చేపట్టింది. ఈ కార్యక్రమాలలో పట్టణ గృహ నిర్మాణము

ద్వారా సుహృద్భావ వాతావరణమును నెలకొల్పి, మధ్య ఆదాయ వర్గము వారికి నివాస వసతి సౌకర్యములతో పాటు, ఇంటివద్ద నుండి పనిచేసే విధానానికి నాందిపలికింది.

పైన పేర్కొనబడిన కారణముల దృష్ట్యా పట్టణ స్థానిక సంస్థలపై పనిభారము మరింతగా పెరగడం వలన సదరు స్థానిక సంస్థల యాజమాన్యము ఇతోధికముగా వృద్ధిచెందడానికి ఆస్కారమేర్పడినది. అందుచేత పెరిగిన పనిభారమును తట్టుకొనేందుకు వీలుగా పురపాలక కార్పొరేషనులలో ఇద్దరు (2) డిప్యూటీ మేయర్లు మరియు పురపాలికలు/నగర పంచాయతీలలో ఇద్దరు (2) వైస్-ఛైర్‌పర్సనులను నియమించవలసిన అవసరము ఏర్పడింది.

అంతర్జాతీయంగా కూడా న్యూయార్కు వంటి నగరాలలో బహుళ డిప్యూటీమేయర్లు ఉన్నారు. విద్యా, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్యము వంటి వివిధ రంగాలలో ప్రత్యేకముగా బాధ్యతలు వహిస్తారు. వీరు వాషింగ్టన్ వంటి మహానగరాలలో నగర విధానాలను ఒకటి లేదా అంతకంటె ఎక్కువ సున్నితమైన ప్రాంతాలలో డిప్యూటీ మేయర్లు పర్యవేక్షించడం జరుగుతుంది. లండన్‌లో లండన్ మేయరు, లండన్ మేయర్ కేబినెట్‌లో భాగంగా 11 మంది డిప్యూటీ మేయర్లను నియమించు కొనవచ్చును. మేయరు ద్వారా ప్రత్యాయోజనము చేయబడిన పదవులకు అనుగుణమైన బాధ్యతలు మరియు అధికారములను వినియోగించుటకు రాజకీయ సలహాదారులుగా పనిచేయడం జరుగుతుంది.

పంజాబ్ రాష్ట్రంలో కార్పొరేషనులకు మేయరు, సీనియరు డిప్యూటీ మేయరు మరియు డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిమిత్తము చట్టములు నిబంధిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పునర్విభజన జరిగిన మీదట, పురపాలక కార్పొరేషన్‌లకు మరియు పురపాలికలకు మొదటి ఎన్నికలు పూర్తి అయినాయి మరియు మేయరు, ఛైర్‌పర్సన్, డిప్యూటీ మేయరు మరియు వైస్-ఛైర్‌పర్సన్‌ల పదవులకు పరోక్ష ఎన్నికలు 18-3-2021 తేదీన జరుగుటకు అధిసూచించడం జరిగింది పురపాలక కార్పొరేషన్‌లు మరియు పురపాలికలు ఏర్పాటైన తేదీన పురపాలక కార్పొరేషన్‌లకు మరొక డిప్యూటీ మేయరు మరియు పురపాలికలకు మరొక వైస్-ఛైర్‌పర్సన్ పదవులను ఏర్పాటు చేయడం జరుగగలదని ప్రభుత్వము సూచించింది, అందు నిమిత్తము ఆయా శాసనములకు సవరణలు చేయవలసిన అవసరం ఏర్పడింది.

తదనుసారంగా పురపాలక కార్పొరేషన్లు ఇద్దరు డిప్యూటీ మేయర్లు మరియు పురపాలికలు/నగర పంచాయతీలు ఇద్దరు వైస్-ఛైర్‌పర్సనులు ఉండే విధముగా పురపాలక చట్టములను సవరించుటకు ప్రతిపాదించబడినది.

అందుచేత, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 మరియు పురపాలక కార్పొరేషన్‌ల చట్టము, 1955లను సవరించుటకు నిర్ణయించింది.

శాసనమండలి నిరవధికంగా వాయిదా పడినందున, శాసనమండలి సమావేశము నందు లేకపోవుట వలన, పై నిర్ణయమును వెంటనే అమలుపరచవలసి ఉన్నందునను, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను గవర్నరు 2021 మార్చి 23వ తేదీన జారీచేయడం జరిగింది మరియు 24-3-2021 తేదీనాటి ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం కూడా జరిగింది.

అంతేకాక, 24-3-2021 తేదీగల గెజెటు 2021 యొక్క 3వ అధ్యాదేశమును పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ పురపాలికలు (ఛైర్‌పర్సన్ మరియు వైస్-ఛైర్‌పర్సన్ ఎన్నికల నిర్వహణ) నియమములు 2005నకు మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్‌లు (మేయరు మరియు డిప్యూటీ మేయరు ఎన్నికల నిర్వహణ) నియమములు 2005నకు కొన్ని సవరణలు అమలు జరుపవలసి ఉన్నది.

ఈ సందర్భములో, 24-3-2021 తేదీగల 2021లోని 3వ అధ్యాదేశపు నిబంధనలను పురస్కరించుకొని, "మొదటి సమావేశము జరిగిన రెండు (2) వారములలోపల పురపాలికలు/నగర పంచాయతీలలో ఛైర్‌పర్సన్, వైస్-ఛైర్‌పర్సన్‌లు మరియు పురపాలక కార్పొరేషన్‌లలో మేయరు, డిప్యూటీ మేయరుల ఎన్నిక జరుగవలెను" అంతేకాక పురపాలికలు/నగర పంచాయతీలు మరియు పురపాలక కార్పొరేషన్‌ల మొదటి సమావేశములు 18-3-2021 తేదీన జరిగినవి మరియు తదుపరి సమావేశములు 31-3-2021 తేదీన లేదా అంతకు ముందు జరుగవలసి ఉన్నది.

సదరు అధ్యాదేశమునకు అనుగుణముగా పై నియమములకు సవరణల ముసాయిదా తయారీకి ఎక్కువ సమయము ఆవశ్యకమైనందునను, ప్రభుత్వము నుండి ఆ సవరణలకు ఆమోదము పొందవలసి ఉన్నందునను మరియు కనీసము మూడు దినముల నోటీసును ఛైర్‌పర్సన్/వైస్-ఛైర్‌పర్సన్‌లు/మేయరు/డిప్యూటీ మేయర్లు ఎన్నిక తేదీకి నిర్ణయించిన దానికి ముందుగా ప్రస్తుతమున్న నియమముల ననుసరించి కౌన్సిలు సభ్యులకు ఇవ్వవలసి ఉండును. ప్రస్తుతమున్న నియమములను అనుసరించి ఛైర్‌పర్సన్/వైస్-ఛైర్‌పర్సనులు, మేయరు/డిప్యూటీ మేయర్లు ఎన్నిక నిమిత్తము ముందుగా కౌన్సిలు సభ్యులకు నోటీసు తేదీని నిర్ణయించవలసి ఉంటుంది. రెండు వారముల లోపల అంటే 18-3-2021 నుండి (మొదటి సమావేశము నుండి) 31-3-2021 తేదీకి ముందుగా దరిమిలా సమావేశములు నిర్వహించడం జరుగలేదు.

పై పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 మరియు మునిసిపల్ కార్పొరేషన్ల చట్టము, 1955లను ఇంకనూ సవరణలు చేయవలెనని నిర్ణయించినది.

శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందుననూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందుననూ గవర్నరు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 6వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) 2021 మే, 11వ తేదీన జారీ చేయడమైనది మరియు 13-5-2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెట్‌నందు ప్రచురించబడినది.

పై నిర్ణయములను అమలుచేయుటకై సదరు అధ్యాదేశముల స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడమైనది.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.